జగన్‌తోనే సుపరిపాలన సాధ్యం



పథకాలపై అవగాహన కల్పిస్తున్న ప్రజాప్రతినిధులు



కరపత్రాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, పార్టీ నాయకులు

పుల్లలచెరువు: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యం అవుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి అన్నారు. గారపెంట గిరిజన గూడెంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా శనివారం గిరిజన గూడెంలో ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వంపై అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే జగనన్న మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి గిరిజన గూడెంలో నాయకులు పల్లె నిద్ర చేసిన విషయం తెలిసిందే. ఎంపీపీ వెంకటయ్య, ఎంపీటీసీ రాములు, మంత్రి పీఆర్వో శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కోటిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ డైరెక్టర్ జానికి రఘు, మండల ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, చిన్ని, బయ్యన్న పాల్గొన్నారు. ముందుగా గూడెంలో ఉన్న దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

తాళ్లూరు (ముండ్లమూరు): జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలతో లబ్ధి చేకూరినట్లు జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని కొర్రపాటివారిపాలెంలో శనివారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి, గ్రామ జేసీఎస్ కన్వీనర్ విష్ణు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలతో చేకూరిన లబ్ధిని ప్రజలకు వివరిస్తూ మా నమ్మకం నువ్వే జగనన్న కరపత్రాలు అందజేశారు. వైస్ ఎంపీపీ ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు యాడిక యలమందారెడ్డి, కుమ్మిత జయరామిరెడ్డి, సర్పంచ్‌లు సుమలతా శ్రీకాంత్‌రెడ్డి, వలి, నాయకులు శరత్, పూర్ణ, లూదర్, దేవదానం పాల్గొన్నారు.

ఆనందంగా దీపావళి జరుపుకోవాలి



కేపీ నాగార్జునరెడ్డి



జంకె వెంకటరెడ్డి

మార్కాపురం టౌన్: చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళి పండగను సంతోషంగా చేసుకోవాని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. మార్కాపురం నియోజకవర్గ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఎస్‌ఐగా సుదర్శన్ బాధ్యతలు

త్రిపురాంతకం: త్రిపురాంతకం ఎస్‌ఐగా బి.సుదర్శన్ నూతనంగా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు వీఆర్ నుంచి ఆయన బదిలీపై వచ్చారు. ఎస్‌ఐ సుమన్ ఒంగోలు వీఆర్‌కు బదిలీపై వెళ్లారు.

గడ్డివామి దగ్ధం

కంభం: ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గడ్డివామి దగ్ధమైంది. ఈ సంఘటన శనివారం సాయంత్రం కంభంలో జరిగింది. వివరాలు.. స్థానిక రంగస్వామి గుడి సమీపంలో త్యాగాల సుబ్బయ్యకు చెందిన గడ్డి వామికి ప్రమాదవశాత్తు నిప్పంటుకోవడంతో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు. ప్రమాదంలో సుమారు లక్ష రుపాయల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వాపోయాడు.

బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలు

మార్కాపురం: బైక్ ఢీకొని వ్యక్తికి గాయాలైన సంఘటన శనివారం పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని తర్లుపాడు రోడ్డులో జరిగినట్లు పట్టణ ఎస్సై కోటేశ్వరరావు తెలిపారు. తోటవారి వీధిలో నివశించే బాబు ట్యాంకు వద్ద రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వెలుగొండారెడ్డి వాహనం ఢీకొట్టడంతో బాబుకు గాయాలయ్యాయి.

15న మండల పరిషత్ సమావేశం

కొనకనమిట్ల: ఈనెల 15న మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్ అధ్యక్షతన నిర్వహించనున్నారు. ఈమేరకు ఎంపీడీఓ అద్దంకి శ్రీనివాసమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు వారి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలన్నారు. ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. జెడ్పీటీసీ సభ్యులు, సొసైటీ చైర్మన్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్‌లు, కోఆప్షన్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

నేడు షటిల్ పోటీలు

మార్కాపురం: పట్టణంలోని డాక్టర్ వైఎస్సార్ క్రీడా వికాస కేంద్రంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని అండర్ 15 బాలబాలికలకు షటిల్ టోర్నమెంటు డబుల్స్‌ను ఆదివారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ప్రారంభిసారని స్పోర్ట్స్ అండ్ యోగా క్లబ్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వరరెడ్డి శనివారం తెలిపారు.

కళింగభేరి వైశ్యులను బీసీ-డీగా ప్రకటించడంపై హర్షం

గిద్దలూరు రూరల్: రాష్ట్రంలోని కళింగభేరి వైశ్యులను బీసీ-డిగా ప్రకటించిన సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ఆ సామాజికవర్గ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు కళింగ భేరి వైశ్య కార్పొరేషన్ డెరెక్టర్ ఎం.రాజశేఖర్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని కళింగ భేరి వైశ్యుల తరఫున జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వర్షాల కోసం జలాభిషేకాలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని కొండపై లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్థానికులు వర్షాల కోసం శనివారం పాములేటి స్వామికి 101 బిందెలతో జలాభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో కొలువుదీరిన లక్ష్మీనరసింహస్వామి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి వార్లకు జలాభిషేకాలు చేశారు.



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం స్వాధీనం

గిద్దలూరు రూరల్: అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న రేషన్ బియ్యాన్ని స్థానిక ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ అనిల్‌కుమార్ శనివారం వేకువ జామున స్వాధీనం చేసుకున్నారు. అందిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఏబీఎం పాలెం సమీపంలో 24 బస్తాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి వాహనంతో పాటు బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

పెద్దారవీడు: స్థానిక శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు గ్రంథపాలకుడు ఏర్వ వెంకటేశ్వరరెడ్డి శనివారం తెలిపారు. 20న వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు తగిన బహుమతులు పంపిణీ చేస్తామని ఆయన వివరించారు. భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆయన నివాళులర్పించారు.

కారు బోల్తా.. నలుగురికి గాయాలు

కొమరోలు (గిద్దలూరు రూరల్): కారు బోల్తా కొట్టి నలుగురికి గాయాలైన సంఘటన మండలంలోని తాటిచెర్లమోటు సమీపంలో శనివారం జరిగింది. అందిన వివరాల ప్రకారం.. గుంటూరుకు చెందిన శ్రీకాంత్‌రెడ్డి, గోపాలక్రిష్ణ, శ్రీలక్ష్మి, ఉషారాణి, లక్ష్మిలు నంద్యాలలోని వారి బంధువుల వివాహ వేడుకలో పాల్గొని తిరిగి వెళ్తుండగా ప్రమాదవశాత్తు కారుబోల్తా కొట్టి ప్రమాదం సంభవించింది. అనంతరం స్థానికుల సమాచారం మేరకు క్షతగాత్రులను గిద్దలూరు ఏరియా వైద్యశాలకు తరలించారు.

కేటాయించిన ప్రదేశంలోనే టపాసులు విక్రయించాలి

బేస్తవారిపేట: కేటాయించిన ప్రదేశంలోనే దీపావళి టపాసులు అమ్మకాలు చేపట్టాలని, అనధికారికంగా దుకాణాల్లో పెట్టుకుని అమ్మకాలు చేపడితే చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ నరసింహారావు హెచ్చరించారు. శనివారం బేస్తవారిపేట బస్టాండ్‌లోని పలు దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. అనుమతులు తీసుకున్న వారు పాత సినిమా హాల్ సెంటర్ వద్ద స్టాల్స్‌ను నిబంధనలకు లోబడి ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అక్రమంగా బాణసంచా దుకాణాల్లో నిల్వ ఉంచడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత సినిమాహాల్ సెంటర్ వద్ద టపాసులు స్టాల్ నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు.

ఘనంగా నరక చతుర్దశి వేడుకలు

మార్కాపురం: దీపావళి పర్వదినోత్సవంలో భాగంగా శనివారం పట్టణంలోని పలు విద్యా సంస్థల్లో ముందస్తు వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా వాసవీ విద్యా నికేతన్‌లో డైరెక్టర్ కె. రంగయ్య ఆధ్వర్యంలో నరకాసుని బొమ్మను తయారుచేసి కాల్చారు. చెడుపై మంచి సాధించిన విజయంగా అభివర్ణించారు. పలువురు చిన్నారులు కాకర పొత్తులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఏఓ రంజిత్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య తదితరులు పాల్గొన్నారు. శ్రీ సాయి చైతన్య హైస్కూల్‌లో సెక్రటరీ ఎం. శ్రీనివాస్, కరస్పాండెంట్ చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి పండగను నిర్వహించారు. బాణసంచా కాల్పించారు.



నరకాసుర వధ చేస్తున్న రంగయ్య

మహనీయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్

మార్కాపురం: స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ మహనీయుడని పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ అన్నారు. ఆజాద్ జయంతి సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మౌలానా దేశంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషిచేశారని, కలాం ఆయన బిరుదనీ, ఆజాద్ కలం పేరన్నారు. అరబిక్, ఇంగ్లీషు, ఉర్దూ, హిందీ, పర్షియన్, బెంగాలీ భాషల్లో ప్రావీణ్యత సంపాదించిన ఆయన 11 ఏళ్లపాటు విద్యాశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఉస్మాన్, కౌన్సిలర్ షెక్షావలి, సీఎమ్ ఖాశీం, ఖలీల్, బిలాల్, దస్తగిరి, ఖాదర్‌ఖాన్, కరీముల్లా, మస్తాన్‌వలి, మహమ్మద్ పాల్గొన్నారు.

ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభం

తర్లుపాడు: మండలంలోని లక్ష్మక్కపల్లిలో సర్పంచ్ శిఖామణి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి, స్థానిక నాయకులు మందా కొండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి ఏఫర్ట్ సంస్థ డైరెక్టర్ జేవీ మోహన్‌రావుతో కలిసి నూతన ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభించారు. సంస్థ డైరెక్టర్లు మాట్లాడుతూ మంచినీరు తీసుకోకపోవడం వలన ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నామని చెప్పారు. ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగడానికి మంచినీరు ఎంతగానో దోహదపడుతుందన్నారు. గ్రామంలో శుభ్రమైన తాగునీరు లేకపోవడంతో ప్రజలు ఎక్కువగా అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. ప్రాజెక్టు కోఆర్డినేటర్ జిగేషా, జేవీ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

